ఆంధ్రజ్యోతి

గుంటూరు జిల్లా వార్తలు

శనివారం 12 అక్టోబరు 2024

చివరి రోజు.. కిక్కు

- మద్యం దరఖాస్తులకు ముగిసిన గడువు
- ఫీజు చెల్లించిన వారి నుంచి రాత్రి వరకు స్వీకరణ
- గుంటూరు జిల్లాలో అత్యధికంగా దరఖాస్తుల దాఖలు
- వ్యాపారుల సిండికేట్‌తో బాపట్ల జిల్లాలో తగ్గిన వైనం

2 లో..



కేడబ్ల్యూడీ కమిటీ కోసం తీవ్ర పోటీ

- అధికార పార్టీలో ముగ్గురు నేతల ప్రయత్నాలు
- ఎమ్మెల్యేల నుంచి సిఫార్సు లేఖల సేకరణ
- 16 నుంచి ప్రారంభం కానున్న ఎన్నికల ప్రక్రియ

3 లో..

త్వరలో గుంటూరులో
ఈఎస్‌ఐ ఆస్పత్రి నిర్మాణం

- కొలనుకొండలో కియా షోరూమ్ ప్రారంభంలో మంత్రి లోకేశ్

మహిషాసురమర్ధినీ..
జయ జయహే

దేవీశరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు మహిషాసురమర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. జయజయహే మహిషాసురమర్ధిని కీర్తనలతో ఆలయ పరిసరాలు హోరెత్తగా భక్తులు పులకించిపోయారు. శనివారం దసరా పర్వదినం సందర్భంగా ఆలయాలు కిటకిటలాడాయి. తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న అమ్మవారి ఉత్సవ విగ్రహాలను పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

- గుంటూరు



తాడికొండ పాతసినిమా హాల్ సెంటర్‌లో మహిషాసురమర్ధిని దేవి అవతారంలో అమ్మవారు



గుంటూరు: శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహిషా సుర మర్ధిని అలంకరణలో అమ్మవారు



తెనాలి మారీసుపేట: శ్రీవిద్యాపీఠంలో శ్రీ మహిషాసురమర్ధినిదేవి అలంకరణలో అమ్మవారు



పొన్నూరు: మహిషాసురమర్ధిని అలంకారంలో వాసవి కన్యకాపరమేశ్వరి



గుంటూరు: విద్యానగర్ 3వ లైన్‌లో శ్రీ సాయినాథ సన్నిధానంలో శ్రీ మహిషాసుర మర్ధినిగా అమ్మవారు

పిల్లలు బడిలోనే ఉండాలి

● స్వేచ్ఛ చైల్డ్ లేబర్ డ్రైవ్‌లో ఎస్పీ సతీష్‌కుమార్

గుంటూరు, అక్టోబరు 11: పిల్లలు ఉండాల్సింది బడిలో అని బాల కార్మికులుగా పనిలో కాదని ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. జిల్లాలో వెట్టి చాకిరి, బాలకార్మికులపై స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శుక్రవారం జరిగిన ఆపరేషన్ స్వేచ్ఛ చైల్డ్ లేబర్ డ్రైవ్ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. వివిధ దుకాణాల్లో పనిచేసే బాలకార్మికులను గుర్తించారు. వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. పిల్లలు చదువుకునేందుకు అనేక సౌకర్యాలు ఉన్నాయని, మంచి సమాజం ఉండాలంటే ఆరోగ్యకరమైన పిల్లలు ఉండాలని వివరించారు. పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాలని కోరుతూ వారిని తల్లిదండ్రులకు అప్పగించారు.



వేదికపై మంత్రులు లోకేశ్, పార్థసారథి, రామ్‌ప్రసాద్‌రెడ్డి తదితరులు

త్వరలో గుంటూరులో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం

● కొలనుకొండలో కియా షోరూమ్ ప్రారంభంలో మంత్రి లోకేశ్

తాడేపల్లి, అక్టోబరు 11: గుంటూరులో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణాన్ని అతి త్వరలోనే చేపడతామని, అన్ని పద్ధతి ప్రకారమే చేస్తామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కొలనుకొండ బైపాస్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సింహా కియా షోరూమ్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. మంగళగిరిలో ఎయిమ్స్‌కు నీటి సరఫరాతోపాటు 100 పడకల ఆసుపత్రి నిర్మాణం త్వరలో చేపడతామని, మూడు నెలల్లో మంగళగిరిలో భూగర్భ డ్రెయినేజీ పనులు చేపడతామని తెలిపారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి పట్టాలు ఇస్తామని, పార్టీలో కష్టపడిన వారికి నామినేటెడ్ పోస్టులు ఇస్తామని వివరించారు. రోడ్ల నిర్మాణం కూడా త్వరలోనే చేపడతామని, ఐదేళ్లలో రోడ్లను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఫేక్ న్యూస్ ప్రచారంపై కఠిన చర్యలు తప్పవని, వరద సాయంపై వైసీపీ దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. దాదాపు పది రోజులకు పైగా సీఎం చంద్రబాబు నాయుడు మంత్రివర్గం మొత్తం ముంపు ప్రాంత పనులను పర్యవేక్షించారని, ఆనాడు వైసీపీ ఎక్కడుందని ప్రశ్నించారు. వరద బాధితులను ఆదుకునేందుకు కోటి సాయం ప్రకటించిన జగన్ రెడ్డి ఎక్కడ ఖర్చు పెట్టాడో చెప్పాలన్నారు. మేము వాస్తవాలను ప్రజల ముందు పెట్టామని, సుమారు రూ.650 కోట్లకు పైగా ఖర్చు పెట్టామని, ఏమైనా లోటుపాట్లు ఉంటే సాయం అందకపోతే వివరాలు ఇవ్వాలని లోకేశ్ అన్నారు. వైసీపీ మాదిరిగా మేము పరదాలు కట్టుకుని తిరగడం లేదనీ, వరదలు వస్తే జగన్ కనీసం తాడేపల్లి ప్యాలెస్ గేటు దాటలేదన్నారు. రాయలసీమకు మ్యానిఫ్యాక్టరింగ్ యూనిట్లు, సర్వీసింగ్‌లను ఉత్తరాంధ్రకు తీసుకువస్తామన్నారు. విండ్, సోలార్, పంప్ స్టోరేజి ప్రాజెక్టులు, సిమెంటు ఫ్యాక్టరీలు కర్నూలుకు, ఎలక్ట్రానిక్ మ్యానిఫ్యాక్చరింగ్ కంపెనీలు కడప, చిత్తూరుకు, ఆటోమొబైల్స్ అనంతపురంకు, ఉభయగోదావరికి ఆక్వా, పెట్రో కెమికల్ పరిశ్రమలు కృష్ణా, గుంటూరుకు తీసుకు వచ్చి అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నామన్నారు. జగన్‌రెడ్డి పాలనలో ఎన్ని కంపెనీలు తీసుకువచ్చారు, ఎన్ని ఉద్యోగాలు కల్పించారో బహిర్గతం చేయాలన్నారు. బుక్‌ల విషయంలో వైసీపీ నన్ను చూసి ఇన్‌స్పైర్ అయినట్టుందని బ్లూ బుక్, గుడ్ బుక్ అంటుందని లోకేశ్ అన్నారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని చెప్పారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

అట్టహాసంగా కియా కార్ల షోరూమ్ ప్రారంభం

తాడేపల్లి బైపాస్ రోడ్ కొలనుకొండలో సుమారు 2.5 ఎకరాల సువిశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కియా కార్ల షోరూమ్‌ను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. ఇక్కడ కియా కార్ల పూర్తి శ్రేణి విక్రయాలతోపాటు అత్యంత అధునాతన పరికరాలతో రోజుకు 50 కార్ల వరకు సర్వీస్ అందించగల విశాలమైన సర్వీస్ సెంటర్ కూడా ఏర్పాటు చేశారు. సింహ కియా డైరెక్టర్ రావెళ్ల సతీష్ మాట్లాడుతూ 2019లో తమ మొదటి కియా షోరూమ్‌ను విజయవాడలో ప్రారంభించామని, అనంతరం గుంటూరు, భీమవరంలో కూడా ఏర్పాటు చేశామని అన్నారు. అమరావతి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో కొలనుకొండలో కియా కార్ల షోరూమ్ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఎం.రామ్‌ప్రసాద్‌రెడ్డి, హౌసింగ్ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, కియా కంపెనీ సౌత్ ఇండియా ఆర్ఎం జోంగో ర్యూ సింహా కియా డైరెక్టర్‌లు రావెళ్ల సుబ్బయ్య రావెళ్ల సతీష్, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాసరావు, యార్లగడ్డ వెంకటరావు, గద్దె రామ్మోహన్, రాష్ట్ర పద్మశాలి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

రసాయన రహిత ఉత్పత్తులే లక్ష్యంగా ప్రకృతి వ్యవసాయం

● నీతి ఆయోగ్ కేంద్ర బృందం

దుగ్గిరాల, మంగళగిరి, అక్టోబరు 11: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకృతి వ్యవసాయంలో ముందంజలో ఉందని కేంద్ర నీతి ఆయోగ్ వ్యవసాయ విభాగ సభ్యుడు డాక్టర్ రమేష్‌చంద్ అన్నారు. తొమ్మిది మందితో కూడిన నీతి ఆయోగ్ కేంద్ర బృందం రేవేంద్రపాడులోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. డాక్టర్ రమేష్‌చంద్ మాట్లాడుతూ రసాయన రహిత పంటలను మాత్రమే ఉత్పత్తి చేసే దేశంగా నిలిపేందుకు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. 2017లో రాష్ట్రానికి ఒక పర్యాయం వచ్చామని, రైతాంగం మునుపటి కంటే మెరుగైన ప్రగతి సాధించిందన్నారు. స్వయంగా రైతులే ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన సహజ ఎరువులను సిద్ధం చేసుకోవడం అభినందనీయమన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని మరింత పెంచేందుకుగానూ, స్థానిక స్వయం సహాయ సంఘాల వారిని కలిసి మాట్లాడామన్నారు. రైతులు వ్యవసాయంలో మార్పు కోసం చూస్తున్నారని తెలుసుకుని కేంద్రం బృందం పర్యటనకు వచ్చిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సూచనల మేరకు దేశమంతా ప్రకృతి వ్యవసాయం చేసేందుకుగానూ, నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్‌తో జాతీయ మిషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో చేస్తున్న ప్రకృతి వ్యవసాయానికి శాస్త్రీయత ఏమిటనే అంశాన్ని పరిశీలించేందుకు కేంద్ర బృందం రెండ్రోజులు పర్యటించినట్లు చెప్పారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చే ఉత్పత్తులకు, రసాయన ఎరువుల వినియోగం ద్వారా వచ్చే ఉత్పత్తులకు గల తేడాను, లాభనష్టాలను రైతులతో ముఖాముఖిలో పంచుకున్నారు. ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సురేష్ కుమార్ చౌదరి, ప్రొడక్షన్ కమిషనర్ వీకే సింగ్, ఐఐఎఫ్ ఎస్ఆర్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్, నీతిఆయోగ్ ప్రోగ్రాం డైరెక్టర్ నీలం పటేల్, ఏడీజీ డాక్టర్ రాజ్‌బీర్‌సింగ్, జేసీ భార్గవ్‌తేజ, ఆచార్య ఎన్‌జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ శారదా జయలక్ష్మీదేవి, అగ్రికల్చర్ అండ్ ఎలైడ్ సెక్టార్ విభాగ సభ్యుడు పరేమాల్ బనాఫత్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.



రైతులతో సమావేశమైన నీతి ఆయోగ్ గౌరవ సభ్యుడు డాక్టర్ రమేష్‌చంద్

ప్రజాదర్బార్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

● మంత్రి నారా లోకేశ్

తాడేపల్లి, అక్టోబరు 11: రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సమస్యలతో బాధ పడుతున్న ప్రజలు ఉండవల్లిలోని మంత్రి లోకేశ్ ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్‌కు విచ్చేసి తమ సమస్యలతో కూడిన అర్జీలు అందజేస్తున్నారు. మంత్రి లోకేశ్ వారి సమస్యలు వింటూ ప్రజాదర్బార్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించామని పరిష్కారమవుతాయని భరోసా ఇస్తున్నారు. కాగా 41వ రోజు ప్రజాదర్బార్‌కు శుక్రవారం మంగళగిరి నియోజకవర్గం నుంచి, రాష్ట్ర వ్యాప్తంగా పలువురు విచ్చేసి సమస్యలతో కూడిన అర్జీలు లోకేశ్‌కు అందజేశారు. అనారోగ్యంతో బాధ పడుతున్న తనకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ఉండవల్లికి చెందిన కె.మంగ విజ్ఞప్తి చేశారు. తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న తన భర్తకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని తాడేపల్లి సుందరయ్యనగర్‌కు చెందిన నాగేశ్వరమ్మ విజ్ఞప్తి చేశారు. ఇంజనీరింగ్ చదివిన తాను నిరుద్యోగిగా ఉన్నానని వివాహమై, ఇద్దరు పిల్లలు ఉన్న తనకు కుటుంబ పోషణ భారంగా మారిందని విజయ డెయిరీలో ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన కె.రాణి విజ్ఞప్తి చేశారు. కుటుంబ పోషణ కోసం మంగళగిరిలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో హౌస్ కీపింగ్ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని నవులూరుకు చెందని ఎలిజాల వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. పలువురు దివ్యాంగుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు.



దివ్యాంగుడి నుంచి వినతిపత్రం స్వీకరిస్తున్న మంత్రి లోకేశ్

కేడబ్ల్యూడీ కమిటీ కోసం తీవ్ర పోటీ

● అధికార పార్టీలో ముగ్గురు నేతల ప్రయత్నాలు
● ఎమ్మెల్యేల నుంచి సిఫార్సు లేఖల సేకరణ
● 16 నుంచి ప్రారంభం కానున్న ఎన్నికల ప్రక్రియ

బాపట్ల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పదవి కోసం అధికార తెలుగుదేశం పార్టీలో తీవ్ర పోటీ నెలకొన్నది. గతంలో పలుమార్లు ప్రయత్నించి అవకాశం దక్కించుకోలేకపోయిన నాయకులు ఈ దఫా ఎలాగైనా ఆ పదవిని తమకు కేటాయించాలని అధిష్ఠానంపై ఒత్తిడి చేస్తున్నారు. కొందరైతే ఎమ్మెల్యేల వద్ద సిఫార్సు లేఖలు తీసుకుని జిల్లా నీటిపారుదల సర్కిల్ ఆఫీసులో అందజేస్తున్నారు. కేడబ్ల్యూడీ పరిధిలో మంగళగిరి, తెనాలి, పొన్నూరు, ప్రత్తిపాడు, వేమూరు, బాపట్ల, రేపల్లె, చీరాల నియోజకవర్గాలున్నాయి. బాపట్ల, రేపల్లె, చీరాల నియోజకవర్గాలు కాలువలకు శివారు ప్రాంతాలుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్తిపాడు, తెనాలి, మంగళగిరి నియోజకవర్గాల నుంచే ప్రాజెక్టు కమిటీకి నాయకుడిని ఎన్నుకోవచ్చన్న అభిప్రాయం తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో వ్యక్తమౌతున్నది. మరో ఎనిమిది రోజుల్లో ఎన్నికల ప్రక్రియ ముగియనుండటంతో ఔత్సాహికులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. ఇదే సమయంలో ఎమ్మెల్యేలు పీసీ చైర్మన్ పదవి తమ నియోజకవర్గానికే కావాలని పట్టుబడుతున్నట్లు తెలిసింది. పశ్చిమ డెల్టా పరిధిలో 22 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయి. వీటిల్లో కొన్ని కమిటీలు రెండు, మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉండటంతో తొలుత ఎమ్మెల్యేల మధ్య ఏకాభిప్రాయం కుదరాల్సిన పరిస్థితి ఉన్నది. ఇవి పూర్తి అయితే చివరిగా కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఎన్నిక జరుగుతుంది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పొన్నూరు నియోజకవర్గం నుంచి నంబూరుకు చెందిన సతీష్‌రెడ్డి రెండుసార్లు చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. మూడోసారి ప్రత్తిపాడు నియోజకవర్గం కాకుమాను మండలానికి చెందిన నువ్వుల సునీల్ తీవ్రంగా ప్రయత్నించారు. అయితే అప్పట్లో తెనాలి, వేమూరు ఎమ్మెల్యేలైన ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనందబాబులు కొల్లూరు మండలానికి చెందిన మైనేని మురళీకృష్ణను పీసీ కమిటీ చైర్మన్‌గా ఎన్నికయ్యేలా చేశారు. ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వ హయాంలో సాగునీటి సంఘాల ఎన్నికలే జరగలేదు. ఇప్పుడు ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సాగునీటి సంఘాల ఎన్నికలు ఈ నెల 16 నుంచి నవంబరు 22వ తేదీ మధ్య నిర్వహించాలని నిర్ణయించింది. నీటిపారుదల, రెవెన్యూ శాఖల్లో ఎన్నికల హడావిడి ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పదవులు ఆశిస్తున్న నాయకులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. గతంలో పొన్నూరు, వేమూరు నియోజకవర్గాలకు పీసీ చైర్మన్ పదవిని కేటాయించిన దృష్ట్యా ఈ దఫా ఏమి నిర్ణయం తీసుకుంటారోనన్న ఉత్కంఠ నెలకొన్నది.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు జిల్లా వార్తలు
I
శనివారం 12, అక్టోబరు 2024



వరద సాయం స్వాహాపై విచారణ


మేడికొండూరు అక్టోబరు 11: మేడికొండూరు మండలం వెలవర్తిపాడులో వరద సాయం స్వాహా చేసినట్లు నిర్ధారణ కావడంతో జిల్లా ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. వరద సాయం అక్రమాలపై ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనం మేడికొండూరులో ప్రకంపనలు సృష్టించింది. వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో కుమ్మక్కైన ఓ వ్యక్తి రైతులను నమ్మించి వారికి రావాల్సిన సాయాన్ని స్వాహా చేశాడు. బ్యాంకు ఖాతాల్లో పడిన నగదు గురించి ప్రశ్నించగా వరద సాయంగా ప్రభుత్వం నుంచి వచ్చిందని బ్యాంకు అధికారులు తేల్చి చెప్పడంతో రైతులు

మేడికొండూరులో 22 మంది రైతుల నుంచి రూ.6 లక్షలు స్వాహా

తెల్లబోయారు. మొత్తం 22 మంది రైతుల నుంచి సుమారు రూ.6 లక్షలు స్వాహా చేశాడని తేలింది. వరద సాయం జాబితా రూపకల్పనలో ఓ పత్తి బ్రోకర్ చక్రం తిప్పాడని గ్రామంలో చర్చించుకుంటున్నారు. రైతు కార్డులు, ఆధార్, పట్టాదారు పాస్ పుస్తకాలు, బ్యాంకు ఖాతా వివరాలు ఇతడి వద్ద ఉండటంతో వాటి ద్వారా రైతుల జాబితా తయారు చేసి వారి పేరుతో వచ్చిన మొత్తాలను స్వాహా చేసినట్లు తెలిసింది. ఇతడికి రెవెన్యూ, వ్యవసాయశాఖలో కొందరు ఉద్యోగులు సహకరించినట్లు సమాచారం. వరద సాయం బ్యాంకు ఖాతాల్లో పడినట్టు తెలియగానే సీసీఐ నుంచి తనకు రావాల్సిన కొంత మొత్తం 'మీ ఖాతాలో పడింది తీసి ఇవ్వండి' అంటూ రైతులను బ్యాంక్‌కు తీసుకెళ్లి నగదు డ్రా చేయించి స్వాహా చేశాడు. ఇదేవిధంగా గతంలోనూ అనేకమంది రైతులకు దక్కాల్సిన రైతు భరోసా సాయాన్ని కూడా అధికారులతో కలిసి స్వాహా చేసినట్లు తెలిసింది.

ఫిర్యాదు చేసినా స్పందించని అధికారులు..

రైతు భరోసా దోచేస్తున్నారని గ్రామస్తులు ఎన్ని ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించలేదని తెలిసింది. గతంలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రస్తుతం వరద సాయాన్ని కూడా అదే తరహాలో స్వాహా చేశారని సమాచారం. సిరిపురంలో కౌలు రైతుల పేరిట వరద సాయాన్ని దోచుకోగా మేడికొండూరు లో భూ యజమానులే బాధితులయ్యారు. వరద సాయం అక్రమాలపై విజిలెన్స్ విచారణ చేపట్టాల ని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఇప్పటివరకు జిల్లా ఉన్నతాధికారులలో కదలిక రాలేదు. విజిలెన్స్ విచారణ జరిపితే మరికొన్ని అక్రమాలు తెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.



భారత్ - జింబాబ్వే సంబంధాలు బలోపేతం

● జింబాబ్వే రాయబారి స్టెల్లా నొకోమో


మాట్లాడుతున్న స్టెల్లా నెకోమో

గుంటూరు(విద్య), అక్టోబరు 11: భారత్ - జింబాబ్వే దేశాల మధ్య అకడమిక్, పరిశోధనలు, అగ్రికల్చర్ రంగం విభాగం లో టెక్నాలజీపాటు పరస్పర అవగాహన సంబంధాలు బలోపేతం కానున్నాయని జింబాబ్వే రాయబారి స్టెల్లా నొకోమో తెలిపారు. శుక్రవారం వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో జరిగిన అకడమిక్, దౌత్యపరమైన సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్య, పరిశోధనలతోపాటు సాంస్కృతిక మార్పిడి, అగ్రికల్చర్ టెక్నాలజీ, పరస్పర సహకార అవకాశాల అన్వేషణ వంటి అంశాలపై చర్చించారు. ఉమ్మడి కార్యక్రమాల ద్వారా భాగస్వామ్యం పటిష్ఠమౌతుందని తెలిపారు. కార్యక్రమంలో విజ్ఞాన్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వీసీ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వానికి అన్నింటా విజయమే

జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా



గుంటూరు సిటీ, అక్టోబరు 11: పాలనాలో అపారమైన అనుభవం కలిగిన సీఎం చంద్ర బాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వానికి అన్నింటా విజయమేనని ఉమ్మడి గుంటూరు జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టీనా తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావే శంలో ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఇది నిజమైన దసరా పండుగన్నారు. గత ఐదేళ్లలో పండుగ సంతోషం పరిపూర్ణంగా పొందని ప్రజలు ఇప్పుడు నూతన సంతోషంతో ఉన్నార న్నారు. ప్రతి ఒక్కరూ వారిలోని వ్యతిరేక ఆలో చన భావజాలంపై విజయం పొంది కొత్త శక్తి తో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కల ల రాజధాని అమరావతి నిర్మాణం సంపూర్ణం కావాలని, అందుకు అవసరమైన తగిన శక్తి, సామర్థ్యాలను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లకు భగవంతుడు అనుగ్రహించాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్‌కుమార్ తెలిపారు. ప్రజలకు అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు శుభాకాంక్షలు తెలిపారు.





దుర్గమ్మా.. టెంకాయ కొట్టలేమమ్మా

రిటైల్ మార్కెట్‌లో ఒక కొబ్బరికాయ రూ. 50కి పెరిగిన ధర

గోదావరి జిల్లాల్లో దిగుబడి తగ్గడమే కారణం : వ్యాపారులు



గుంటూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రిటైల్ మార్కెట్‌లో కొబ్బరికాయ(టెంకాయ) ధర దాదాపుగా రెట్టింపైంది. గతంలో పరిమాణాన్ని బట్టి రూ.20 నుంచి రూ.35 మధ్య ఉండే కొబ్బరికాయ ధర శుక్రవారం రూ.50 దాటింది. చిన్నకాయలే రూ.30కి పైగా ధర చెబుతున్నారు. దీంతో ఇళ్లల్లో, ఆలయాల్లో కొబ్బరికాయలు కొట్టడాన్ని చాలామంది భక్తులు తగ్గించారు. దసరా పండగ అంటే కొబ్బరికాయలను పెద్ద సంఖ్యలో భక్తులు కొనుగోలు చేసేవారు. అలాంటిది నవరాత్రులు ప్రారంభమైన ముగింపునకు చేరుకున్నా పెద్దగా అమ్మకాలు జరగడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. గతంలో ఎన్నడూ ఇలా టెంకాయ ధర పెరిగిన దాఖలాలు లేవని తెలిపారు. ఇటీవల కురిసిన భారీవర్షాలు, వరదలతో దిగుబడి తగ్గిపోవడంతోనే గోదావరి జిల్లాల్లోని వ్యాపారులే టన్నుకు రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు ధర పెంచారన్నారు. ఈ కారణంగానే ఇక్కడి రిటైల్ మార్కెట్‌లో ఒక్కో కొబ్బరికాయ ధర రూ.50కి చేరిందని వ్యాపారులు తెలిపారు. ఏదైనా మంచి జరిగితే 101 కాయలు కొడతామని మొక్కుకొనే వారు పెరిగిన ధర కారణంగా వెనకడుగు వేస్తున్నారు. మరోవైపు కొబ్బరిని ఎక్కువగా హోటళ్లలో వినియోగిస్తుంటారు. కొబ్బరి లేనిదే అల్పాహారాల్లోకి చట్నీని తయారు చేయలేరు. అలానే బిర్యానీల్లోనూ కొబ్బరిని విరివిగా వినియోగిస్తుంటారు. పెరిగిన ధర కారణంగా ఆయా వ్యాపారులు కూడా ధరలు పెంచడం ప్రారంభించారు.



చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి : దేగల


దేగల ప్రభాకర్

గుంటూరు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి):చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ప్రజలు విజయ దశమి పర్వదినాన్ని జరుపుకుంటారని టీడీపీ నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్ అన్నారు. గుంటూరు ప్రజలకు ఆయన విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఆ అమ్మవారి కృప ఉండాలని ఆయన కోరుకున్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.

పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్

● తూర్పు ఎమ్మెల్యే నసీర్


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): పేదరికంలో ఉండి అనారోగ్యం పాలైన అభాగ్యు లకు వైద్య ఖర్చుల నిమిత్తం అందించే ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వర మని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరు నాలుగో డివిజన్‌లోని వినోబానగర్‌కు చెందిన పగడాల వెంకటేశ్వరు తన మోకాలుకు ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్నారు. రూ. 81 వేల చెక్కును శుక్రవారం ఆయనకు ఎమ్మెల్యే అందించారు. వెంకటేశ్వర్లు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అశోక్, రబ్బానీ, హుస్సేన్, జె.శ్రీనివాస్, కె.పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): శ్రీ కన్యకా పరమేశ్వరి మాత ఆశీస్సులు ఎల్లప్పుడు ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే నసీర్ కోరుకున్నారు. శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం ఆయన ఆర్ అగ్రహారంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా, సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచే విజయదశమి వేడుకలను ఆనందోత్సాహాలతో ప్రజలంతా జరుపుకోవాలని నసీర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు సిటీ బస్ బాబు, కొనకళ్ల సత్యం, కోట శేషగిరి, వనమా నరేంద్ర, ఆనంద్ సాగర్, హరి, బద్రి, అరవేపల్లి శీను, తల్లం కన్నా, శర్మ తదితరు కమిటీ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

యజ్ఞవల్క్య క్షేత్రంలో సంగీత విభావరి

గుంటూరు, అక్టోబరు 11: విజయ దశమి పురస్కరించుకొని పండరీపురంలోని యజ్ఞవల్క్య క్షేత్రంలో శుక్రవారం సాయంత్రం తపాలశాఖ విశ్రాంత ఉద్యోగి ఆర్‌పీఎల్ నరసింహరావు ఆలపించిన సంగీత విభావరి ఆకట్టుకుంది. పలు భక్తి గీతాలు భక్తులను భక్తిపారవశ్యంలో ఓలలాడించాయి. వయొలిన్‌పై కుమారి జయతి, మృదంగంపై సూర్య వాయిద్య సహకారం అందించారు.

విలువల కోసం త్యాగాలకు వెనుకాడని నేత పవన్ కల్యాణ్

● 'ప్రజల కోసం పవనుడు' పుస్తకావిష్కరణలో ఎమ్మెల్యే మాధవి


ప్రజలతో పవనుడు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గల్లా మాధవి

గుంటూరు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్య విలువల కోసం ఎంతటి త్యాగానికైనా వెనుకాడని నేత పవన్ కల్యాణ్ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి ప్రశంసించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆధ్వర్యంలో శుక్రవారం 'ప్రజలతో పవనుడు' పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజం, ప్రజలపై ప్రేమ, దేశం పట్ల భక్తి ఉన్న పవన్ కల్యాణ్‌లాంటి నాయకులు అరుదుగా ఉం టారని అన్నారు. తన సామాజిక, రాజకీయ ప్రయాణం అంతా పోరాటాలు, త్యాగాలు, గుప్త దానాలతో నిండి ఉంటుందని కొనియాడారు. ఆళ్ళ హరి మాట్లాడుతూ పవన్ కల్యాణ్ లాంటి నిస్వార్థ నాయకుడి బాటలో పయనిస్తునందుకు గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో రెల్లి యువనేత, సోమి ఉదయ్ కుమార్, జనసేన నగర నాయకులు బి. రాధాకృష్ణ, కె.సంజీవ్, వై.సత్యం, ఎ. కాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు : ఎమ్మెల్యే మాధవి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే గల్లా మాధవి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. విజయాలకు కారకమైన దశమి విజయదశమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ దసరా పండగును ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. లోకంలోని ప్రజలందర్నీ రక్షించే దుర్గామాత నియోజకవర్గ ప్రజలకు సుఖ, శాంతులు ఇవ్వాలని ఆమె అభిలషించారు.

హైదరాబాదులో పలు ప్రాజెక్టులను పరిశీలించిన కమిషనర్


హైదరాబాదులో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు(కార్పొరేషన్), అక్టోబరు 11: గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దుర్గం చెరువు సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, హైదరాబాదు మెట్రో వాటర్ ప్రాజెక్ట్, గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లను గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బృందం శుక్రవారం పరిశీలించింది. ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల్లోని మున్సిపల్ కార్పొరేషన్లలో అమలు చేస్తున్న కార్యక్రమాల స్టడీ టూర్ లో భాగంగా శుక్రవారం జీహెచ్ఎంసీలో వివిధ ప్రాజెక్ట్ లను నగర కమిషనర్ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా కమిషనర్ బృందానికి తొలుత దుర్గం చెరువు లోని ఎస్టీపీ ప్లాంట్ వివరాలను స్థానిక అధికారులు వివరించారు. అనంతరం జీహెచ్ఎంసీ డిసాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ కార్యాలయాన్ని పరిశీలించారు. గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ల, పనితీరుని పూర్తి స్థాయిలో పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ ల పరిశీలనలో భాగంగా హైదరాబాదు మెట్రో వాటర్ ప్రాజెక్ట్ ని పరిశీలించారు.

శారీరక. మానసిక ఆరోగ్యంతో సంపూర్ణ ఆరోగ్యం

గుంటూరు, అక్టోబరు 11: శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం బాగుంటేనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు కె.సురేష్‌కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేటి పరుగుల జీవనంలో పాఠశాలకు వెళ్ళే చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిళ్ళకు గురవుతున్నారన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ దెబ్బతిని ఓదార్చే పెద్ద దిక్కులేక నేడు చిన్న సమస్యలకే యువత ఆత్మన్యూనతతో మానసిక సమస్యలకు గురవుతున్నారని అన్నారు. మానసిక ఒత్తిడిలో ఉన్న వ్యక్తుల్లో కోపం, చిరాకు, భయం, దిగులు, నిద్రలేమి ఉంటాయన్నారు. వీటికి తగిన చికిత్సలు పొందకుంటే క్రమేపీ శారీరక రుగ్మతలుగా మారతాయన్నారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, వీపీ రావ్, డాక్టర్ రవీంద్రకుమార్, రామకృష్ణారెడ్డి, అచ్యుత ఇందుశేఖర్ తదితరులున్నారు.

అవోపా ఆధ్వర్యంలో గోసేవ

గుంటూరు(విద్య),అక్టోబరు 11: స్థానిక గుంటూరు వారితోటలోని రాధాకృష్ణగోశాలలో ఆర్యవైశ్య ఆఫీయల్స్ అండ్ ప్రొఫెసనల్స్ ఆధ్వర్యంలో మహిళలు గోసేవ నిర్వహించారు. గోవులను శుభ్రం చేసి పసుపు,కుంకుమ పూసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అవోపా అధ్యక్షుడు కెవి బ్రహ్మం,కార్యదర్శి రాధ కృష్ణయ్య, ట్రెజరర్ మహాకాళి శ్రీనివాసరావు, గోపాలరావు, చామర్తి ర మేష్, కంచర్ల వెంకటేశ్వర్లు తదితరుల పాల్గొన్నారు.


గోపూజ చేస్తున్న మహిళలు

ఆలయాలకు స్వయం ప్రతిపత్తిపై ఏపీ అర్చక సంఘం హర్షం

గుంటూరు సిటీ, అక్టోబరు 11 : ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రాష్ట్రంలోని దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 223 ని విడుదల చేయడంపై ఆంధ్రప్రదేశ్ అర్చకసేవా సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నారాయణం వేణుగోపాల్, జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ అర్చక సేవా సంఘం ప్రధాన కార్యదర్శి జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి మాట్లాడుతూ ఈ జీవోతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాలయాలకు ఆచారసాంప్రదాయాలకు భంగం వాటిల్లకుండా ఉంటుందని అన్నారు.

ప్రజలకు దసరా శుభాకాంక్షలు



రేంజ్ ఐజీ త్రిపాఠి

గుంటూరు, అక్టోబరు 11: గుంటూరు రేంజ్ పరిధిలో గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లా ప్రజలందరికీ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో విజయదశమి పండగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా రేంజ్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

జిల్లా ఎస్పీ సతీష్ కుమార్..

గుంటూరు జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి, పోలీసు కుటుంబ సభ్యులకు గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. విజయాలకు చిహ్నమైన ఈ విజయదశమితో అన్ని రంగాల్లో అందరికీ విజయం చేకూరాలని, సుఖ సంతోషాలతో ఆనందంగా దసరా పండగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆకాంక్షించారు.

చంపుతామని బెదిరిస్తున్నారు

గుంటూరు, అక్టోబరు 11: కుక్కలకు అన్నం పెట్టడమే నేరం అన్నట్లుగా చంపుతామని బెదిరిస్తున్నారని సంపత్‌నగర్ 8వ లైనుకు చెందిన ముత్తి సత్యకుమారి శుక్రవారం లాలాపేట స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మాకు పొరుగు వారైన జెట్టి ప్రసాద్, జెట్టి మురళీకృష్ణ, సంకా రాజేశ్వరి, ఆమె కుమారుడు సంకా మణికంఠ అనే ఈ నలుగురు మా కుంటుబాన్ని లక్ష్యం చేసుకొని అనేక విధాలుగా బెరింపులకు పాల్పడుతున్నారన్నారు. అంతేగాక ఈ నెల 8న తమపై దాడికి యత్నించారన్నారు. వారిపై తగు చర్యలు తీసుకుని తమకు ప్రాణరక్షణ కల్పించాలని ఆమె కోరారు.

గుర్తుతెలియని వ్యక్తికి తీవ్ర గాయాలు

గుంటూరు, అక్టోబరు 11: గుర్తుతెలియని వ్యక్తి ఎల్వీఆర్ క్లబ్ ఎదురుగా ఉన్న ఎస్‌వీఎస్ టిఫిన్ సెంటర్ ముందు మద్యం మత్తులో కాలు జారి పడి తలకు తీవ్రగాయమైంది. వెనుకకు పడిపోవడంతో తల వెనుకభాగం రోడ్డుకు తగిలి బలమైన గాయమైంది. చికిత్స నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. ప్రస్తుతం అపస్మారక స్థితిలో ఉన్నాడని, ఇతని పేరు, అడ్రస్, ఫోన్ నంబర్, సెల్‌ఫోన్ పాస్‌వర్డ్ చెప్పలేకపోతున్నాడు. పట్టాభిపురం సీఐ వీరేంద్ర బాబు ఘటనా స్థలానికి చేరుకుని విచారించారు.

పోలీస్ లాంఛనాలతో ఏఎస్సై అంత్యక్రియలు



ఏఎస్సై అరుణాచలం

గుంటూరు, అక్టోబరు 11: కేన్సర్ వ్యాధితో బాధపడుతూ ఈ నెల 10న మృతి చెందిన తుళ్ళూరు ఏఎస్సై అరుణాచలంకు పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి చేశారు. మట్టి ఖర్చుల కింద రూ.25 వేలు అందజేశారు. తూళ్లూరు పోలీసు స్టేషన్‌లో పని చేస్తూ మృతి చెందిన అరుణాచలం కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

శక్తి స్వరూపిణీ....శ్రీ మహిషాసుర మర్ధిని



చుట్టుగుంట పోలేరమ్మ ఆలయంలో మహిషాసుర మర్ధినిగా..



సంగడిగుంట కనకదుర్గమ్మ ఆలయంలో మహిషాసుర మర్ధినిగా..



బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మహిషాసుర మర్ధిని

గుంటూరు(తూర్పు), అక్టోబరు 11: భక్తులను కరుణించే జగన్మాత శరన్నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా సాగుతున్నాయి. శుక్రవారం అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు జరిగాయి. గో పూజ, సువాసిని, కుమారి పూజలు సువాసినులచే సామూహిక కుంకుమార్చనలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పలు దేవాలయాల్లో అమ్మ వారిని శ్రీ మహిషాసుర మర్దినిగా అలంకరించారు. సామూహిక తులసి పూజలు, మహావిద్య హోమం, సహస్రనామార్చనలు నిర్వహించారు. ప్రదోషకాల సహస్రనామార్చన నిర్వహించి అమ్మవారికి నీరాజనం, మహా మంత్ర పుష్పం నిర్వహించారు. పెద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరి గాయి. కార్యక్రమాలను పాలకవర్గ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ఆలయాల్లో కొనసాగుతున్న భక్తుల రద్దీ

గుంటూరు, అక్టోబరు 11: శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు నగరంలోని ప్రధాన దేవాలయాల్లో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఏటుకూరు రోడ్డులోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో, లాలాపేట గంటలమ్మ చెట్టు వీధిలోనున్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో, సంగడిగుంటలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో, చుట్టుగుంట శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానంలో అమ్మవారు శుక్రవారం శ్రీ మహిషా సురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు.

ఊరేగింపునకు ఏర్పాట్లు

గుంటూరు, అక్టోబరు 11: శక్తి స్వరూపిణి, దుర్గామాత అమ్మవారి నవరాత్రి మహోత్స వాలు అత్యంత వైభవోపేతంగా ముగిశాయి. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న అమ్మవారి ఉత్సవ విగ్రహాలను పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించేందుకు ఆలయాల నిర్వాహకులు సిద్ధ మయ్యారు. తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు ప్రారంభించనున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక క్యూ లైన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో నవరాత్రి మహోత్సవాలు ముగింపులో భాగంగా శనివారం పుర వీధుల్లో ఊరేగింపునకు ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం రాష్ట్రంతో పాటు కేరళ, తమిళనాడు ఇతర రాష్ట్రాల కళాకారులతో బాణాసంచాతో ఈ ఊరేగింపు జరగనుంది. సంగడి గుంట లోని శ్రీకనకదుర్గమ్మ ఆలయం ఎదుట ప్రత్యేక టార్పాలిన్ పట్టాలతో నీటి కొలను చేసి తెప్పోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. చుట్టుగుంట పోలేరమ్మ తల్లి ఆలయంలో అంగరంగవైభవంగా దసరా మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక సాంస్కృతిక కార్య క్రమాలు ఏర్పాటు చేశారు. శనివారం ఆలయం ఎదుట పెద్ద ఎత్తున అన్నదాన కార్య క్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అరండల్‌పేటలోని అష్టలక్ష్మీదేవాలయం, విద్యానగర్, బ్రాడీపేట మెయిన్ రోడ్డులోని కోదండరామాలయం బృందావన్‌గార్డెన్స్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహించారు.

రాష్ట్ర బార్ కౌన్సిల్ క్రమశిక్షణ సంఘం చైర్మన్‌గా బ్రహ్మారెడ్డి



బ్రహ్మారెడ్డిని అభినందిస్తున్న ఎమ్మెల్సీ అప్పిరెడ్డి తదితరులు

గుంటూరు, అక్టోబరు 11: న్యాయం పక్షాన నిఖార్సుగా నిలబడే న్యాయవాది వట్టి జొన్నల బ్రహ్మారెడ్డి అని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి అభినందించారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ క్రమశిక్షణ సంఘం చైర్మన్‌గా నియమితులైన బ్రహ్మారెడ్డి, ఎమ్మెల్సీ అప్పిరెడ్డిని నగరంలోని కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ బ్రహ్మారెడ్డి కృషి, పట్టుదలతో న్యాయవ్యవస్థలో అంచెలంచెలుగా ఎదిగారన్నారు. అక్రమ కేసులతో అధికార పక్షం వేధింపుల నుంచి వైసీపీ నేతలు, కార్యకర్తలకు ఉపశమనం కలిపించటంలో ఆయన పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాసు వెంకటరెడ్డి, వైసీపీ లీగల్ రాష్ట్ర నాయకుడు పోలూరి వెంకటరెడ్డి, సీడీ భగవాన్, రమణారెడ్డి, బాబూరావు, మొండితోక శ్రీనివాసరావు, అడపా ఇందిర, క్రాంతి, రామకృష్ణారెడ్డి తదితరులున్నారు.

రాయితీపై పామాయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్ పంపిణీ



కౌంటర్లను ప్రారంభిస్తున్న పశ్చిమ తహసీల్దార్ వెంకటేశ్వరరావు

గుంటూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): బహిరంగ మార్కెట్‌లో పామాయిల్, పొద్దుతిరుగుడు పువ్వుల నూనె ధరలు దాదాపుగా 50 శాతం పెరగడంతో రాష్ట్ర ప్రభుత్వం వాటిని తగ్గించే చర్యలు చేపట్టింది. అందులో భాగంగా పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆయిల్ వ్యాపారస్థులతో చర్చలు జరిపిన అనంతరం శుక్రవారం నుంచి జిల్లా వ్యాప్తంగా రైతుబజార్లలో ప్రత్యేక నూనెల విక్రయ కౌంట ర్లను రెవెన్యూ, పౌరసరఫరాలు, మార్కెటింగ్ అధికారులు కలిసి ప్రారంభించారు. స్థానిక చుట్టుగుంట రైతు బజార్‌లో పామాయిల్ లీటర్ ప్యాకెట్ రూ. 110, సనఫ్లవర్ ఆయిల్ రూ. 124కి విక్రయించడం ప్రారంభించారు. ఒక్కో రేషన్‌కార్డుదారుడికి మూడు పామాయిల్ ప్యాకెట్లు, ఒక సనఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ పంపిణీ చేయనున్నట్లు గుంటూరు పశ్చిమ తహసీల్దార్ కేవెంకటేశ్వరరావు తెలిపారు. సీఎస్‌డీటీ శివశంకర్ పాల్గొన్నారు.



కాకుమానులో సింహ వాహనం పై దుర్గాదేవి అమ్మవారు



మంగళగిరిలో మహిషాసుర మర్దినిగా కనకదుర్గమ్మ



పండ్ల అలంకరణలో దర్శనమిస్తున్న వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారు

జయ జయహే మహిషాసుర మర్దిని

మంగళగిరి సిటీ, అక్టోబరు 11: దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా మంగళగిరి పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పట్టణం లోని పలు ఆలయాల్లో కొలువైన అమ్మవార్లు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా మండపాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాల వద్ద భక్తులు పూజలు, భజనలు చేశారు. పాత మంగళగిరి దుర్గానగర్‌లోని శ్రీ కనకదుర్గ అమ్మవారు, ఎర్ర చెరువు వద్ద కొలువైన శ్రీ కాళీ మాత అమ్మవారు మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. నృసింహాలయంలో శ్రీ రాజ్యలక్ష్మీ అమ్మవారు, ఘాట్‌రోడ్డులోని శ్రీ పద్మావతి అమ్మవారు ధైర్యలక్ష్మీ అలంకారంలో దర్శనమిచ్చారు. దుర్గా నగర్ కనకదుర్గ ఆలయంలో శనివారం ఉదయం అమ్మవారు విజయదుర్గ అలంకారంలో దర్శనమిస్తారని, సామూహిక కుంకుమార్చనలు, మహాన్నదాన వితరణ అనంతరం సాయంత్రం గ్రామోత్సవం జరుగుతుం దని భక్తబృందం ప్రతినిధి ఇంటూరి దుర్గాప్రసాద్ తెలిపారు.

● తాడేపల్లి, అక్టోబరు 11: ఉండవల్లి సెంటర్‌లోని అయోధ్య ప్రాంగణంలో అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. కార్య క్రమంలో అయోధ్య ప్రాంగణం కమిటి సభ్యులు ఎల్.కిషోర్‌కుమార్, జె.వెంకటేష్, శ్రీనివాస శాస్త్రి, జి.కొండలరావు పాల్గొన్నారు.

● దుగ్గిరాల, అక్టోబరు 11: మండలంలోని పలు గ్రామాల్లో అమ్మవారి ఆలయ ప్రాంగణాలు భక్తులతో కళకళలాడాయి. కేఆర్ కొండూరు శ్రీమహంకాళీ అమ్మవారు, దుగ్గిరాల శ్రీగంగాపార్వతీ సమేత శ్రీనాగే శ్వరస్వామివారి ఆలయంలో అమ్మవారు శుక్రవారం శ్రీమహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈఓ కోగంటి సునీల్ ఆలయానికి వచ్చిన భక్తుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. పెదకొండూరు, ఈమని, పేరుకలపూడి, చిలువూరు, పెనుమూలి, రేవేంద్రపాడు, తుమ్మపూడి, గొడవర్రు తదితర గ్రామాల్లోని అమ్మవారి ఆలయాలకు వచ్చే భక్తులకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దుగ్గిరాలలోని శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీభూనీలాసమేత శ్రీకల్యాణవేంకటేశ్వరస్వామి గ్రామోత్సవం శుక్రవారం సాయంత్రం నిర్వహించారు.

●తాడికొండ, అక్టో బరు 11: తాడికొండ శివారు బడేపురంలో అమ్మవారిని దుర్గాదేవిగా, మోతడక శివాలయంలో అమ్మవారిని, తాడికొండలోని వీరభద్రస్వామి ఆల యంలో అమ్మవారిని మహిషాసుర మర్దినిగా అలంకరించి పూజలు నిర్వ హించారు. తాడికొండ లోని పాత సినిమాహాల్ సెంటర్, పడమట వీధి, చింతచెట్టు సెంటర్‌లో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేప ట్టారు. తాడి కొండ సీఐ కే వాసు బడేపురంలో అమ్మవారిని దర్శించు కున్నారు. అనంతరం అన్న దాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. తాడికొండలోని పాత సినిమాహాల్ సెంటర్‌లో అమ్మవారికి నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో మహిళలు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో దసర నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తున్నారు.

● కాకుమాను, అక్టోబరు 11: కొండపాటూరులో స్వయంభు శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయం, అప్పాపురంలో శ్రీ భువనేశ్వరి దేవి, పోలేరమ్మ తల్లి దేవాలయం, మండల కేంద్రమైన కాకుమానులో గంగా పార్వతి సమేత అగస్త్యేశ్వర స్వామి ఆలయం, రేటూరులో అమరామృత లింగేశ్వరి తదితర ఆలయాలలో అమ్మవార్లను దుర్గాదేవిగా అలంకరించారు.

● తుళ్లూరు, అక్టోబరు 11: తెలుగు యువత ఆధ్వర్యంలో పెదపరిమిలో భారీ గుడి సెట్టింగ్ వేసి అమ్మవారి విగ్రహాన్ని నెలకొల్పిన దగ్గర అన్నదానం నిర్వహించారు. శనివారం విజయదశమి పర్వదినం సందర్భంగా అమ్మవార్లకు గ్రామోత్సవం, అనంతరం నిమజ్జనోత్సవం నిర్వహించనున్నారు.

● పెదనందిపాడు, అక్టోబరు, 11 : స్థానిక సోమేశ్వరస్వామి దేవస్థానంలో మహిషాసురమర్దినిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. వాసవీకన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారిని పలు రకాల పండ్లతో ప్రత్యేకంగా అలంకరించారు.



తాడికొండలోని వీరభద్రస్వామి ఆలయంలో మహిషాసుర మర్దిని దేవిగా అమ్మవారి అలంకారం

సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోండి



ఆర్టీఐ డే వేడుకల్లో పాల్గొన్న ఫోరం ఫర్ ఆర్టీఐ ప్రతినిధులు

మంగళగిరి, అక్టోబరు 11: సామాన్యుల చేతుల్లో పారదర్శకమైన సమాచారాన్ని ఉంచడం కోసం ఉద్దేశించిన సమాచార హక్కు చట్టాన్ని ప్రజలందరూ సద్వి నియోగం చేసుకోవాలని సమాచార హక్కు చట్టం కమిషనర్లు కోరారు. సమాచార హక్కు చట్టం-2005 ఏర్పడి 19 ఏళ్లు గడిచిన సందర్భంగా ఫోరం ఫర్ ఆర్టీఐ ఆధ్వర్యంలో శుక్రవారం మంగళగిరిలోని ఆర్టీఐ కమిషన్ కార్యాలయంలో కేకును కట్ చేశారు. ఆర్టీఐ రాష్ట్ర కమిషనర్లు చావలి సునీల్, రెహానా బేగం, ఎ.ఉదయ బాస్కర్ రెడ్డిలను ఫోరం ప్రతినిధులు కలిసి సన్మానించారు.

ఫోరం జాతీయ అధ్య క్షుడు ప్రత్తిపాటి చంద్రమోహన్ మాట్లాడుతూ ఆర్టీఐ వచ్చి ఏళ్లు గడు స్తున్నా చాలా మందికి ఈ చట్టంపై అవగాహన లేదన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ఆర్టీఐ కార్యకర్తలు సమాజంలో అవినీతిని అరికట్టేం దుకు కృషి చేయాలని, ఆర్టీఐని సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఉపా . ధ్యక్షుడు మట్టా ప్రసాద్ మాట్లాడుతూ దేశంలోని రాష్ట్ర కమిషన్ కార్యా లయాలు ఆర్టీఐ విస్తృతికి చర్యలు తీసుకోవాలని, జిల్లా, మండల, గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని, ఆర్టీఐ కార్యకర్తల రక్షణ కల్పిం చాలని కోరారు. కాగా, ఆర్టీఐ చీఫ్ కమిషనర్ బాషా ఆర్టీఐ కార్యకర్తలను కలి సేందుకు విముఖత చూపించారని ఫోరం ప్రతి నిధులు తెలిపారు. కార్య క్రమంలో ఫోరం ఫర్ ఆర్టీఐ కడప, కర్నూలు, కృష్ణా, కాకినాడ, విశాఖ జిల్లాల అధ్యక్షులు తిరుమలరెడ్డి, యల్లప్ప, డాక్టర్ అశోక్, శివ, వడ్డాది ఉదయ్‌కుమార్, హైకోర్టు న్యాయవాదులు పాల్గొన్నారు.



చండీ హోమంలో పాల్గొన్న భక్తులు

లోకకల్యాణార్థం చండీ హోమం

పెదనందిపాడు, అక్టోబరు, 11 : మండల పరిధిలోని అన్నవరంలో తెలుగు యువత ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద శుక్రవారం చండీ హోమం నిర్వహించారు. లోకకల్యాణార్థం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, కూటమి ప్రభుత్వం మంచి జరగాలని హోమాన్ని నిర్వహించారు. రేపల్లెకు చెందిన వేదపండితులు చండీహోమం నిర్వహించారు. తొలుత దుర్గాదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు చేశారు. అనంతరం గ్రామస్థులు దాతల సహకారంతో అన్నదానం చేశారు.

విజయ దశమి శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

వట్టిచెరుకూరు, అక్టోబరు 11 : విజయదశమికి మండలంలోని ప్రజలు సుఖ శాంతులతో గడపాలని ఎంపీడీవో ఎం.రమేష్ బాబు, పీఆర్ ఏఈ కిషోర్ బాబు, సీఐ రమా నాయక్, విద్యుత్ శాఖ ఏఈ రవితేజ శుభాకాంక్షలు తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు రూ.21 వేల జీతం ఇవ్వండి



సమావేశంలో మాట్లాడుతున్న ధనలక్ష్మి

తాడేపల్లి, అక్టోబరు 11: ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి మండలం విలీన గ్రామాలలో పని చేసే పారిశుధ్య కార్మికులకు రూ.21వేల జీతం ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం జాతీయ రహదారి వద్ద ఉన్న కెబి భవన్‌లో పారిశుధ్య కార్మికుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశానికి సంఘం తాడేపల్లి మండల అధ్యక్షులు చొక్కా మరియ దాసు అధ్యక్షత వహించారు. ధనలక్ష్మి మాట్లాడుతూ తాడేపల్లి మండలం రూరల్ గ్రామాలలో పనిచేసే కార్మికులకు మార్చి 1వ తేదీ నుండి రూ.21వేలు ఇస్తామని మున్సిపల్ అధికారులు చెప్పారు కానీ సెప్టెంబరు నుండి మాత్రమే వేతనం ఇస్తున్నారని అన్నారు. జీవో ప్రకారం మార్చి నుండి ఆగస్టు వరకు ఆరు నెలల హెల్త్ అలవెన్స్, ఒక్కో నెలకు రూ.6వేలు మున్సిపల్ కార్మికులకు ఆరు నెలల పెండింగ్ బకాయిలు రావాల్సి ఉందన్నారు. అధికారులు తాత్సారం చేయకుండా వేతనం అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమా వేశంలో సీపీఎం నేతలు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, పారిశుధ్య కార్మిక సం ఘం మండల అధ్యక్షులు మేకల డేవిడ్, ఏపీ కౌలు రైతు సంఘం మం డల కార్యదర్శి పల్లె కృష్ణ, విజయరాజు, క్రాంతికుమార్, సరోజిని, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



మంత్రి లోకేశ్‌కు ఆహ్వానపత్రికను అందజేస్తున్న షబ్బీర్ బాషా

ఉరుసు మహోత్సవానికి మంత్రి లోకేశ్‌కు ఆహ్వానం

మంగళగిరి, అక్టోబరు 11: తాడికొండ మండలం నిడు ముక్కలలోని హజరత్ పీరా నే పీర్ దస్తగీర్ మహబూబ్ సుభానీ అవులియా దర్గా 72వ ఉరుసు మహోత్సవాలు ఈ నెల 14వ తేదీన ప్రారంభమవు తాయని ముజువర్ హజరత్ షేక్ షబ్బీర్ బాషా తెలిపారు. ఉరుసు మహోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ శుక్రవారం ఉండవల్లిలోని నివాసంలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు. 14న గుసూల్, చందనం, 15న గంధం, రాత్రి అన్న సంతర్పణ, 16న దీపా రాధన జరుగుతాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

అధికార యంత్రాంగంపై ఆధారపడొద్దు

● కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొరివి వినయ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కొరివి వినయ్‌కుమార్

పెదనందిపాడు, అక్టోబరు 11 : గత ప్రభుత్వం అధికార యంత్రాంగంపై ఆధారపడడం వలన రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్ విమ ర్శించారు. స్థానిక కొల్లా వెంకయ్య గ్రంథాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఇది మంచి ప్రభుత్వం' అని ప్రజలు నిర్ణయించాలి కానీ ప్రభుత్వ పెద్దలు నిర్ణయించ రాదని విమ ర్శించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు అప్పుల రూపంలో మాత్రమే ఇస్తుందని, విభజన హామీలో ఇవ్వాల్సిన నిధులు ఇవ్వడం లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 120 రోజుల్లోనే రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడడంలో, రోడ్ల నిర్మాణాలు చేపట్టడంలో, విపత్తుల సమయంలో బాధితులకు తగిన పరిహారం ఇవ్వడంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో పాలన గాడిలో పడలేదని, గత ప్రభుత్వ ఆనవాళ్ళే ఇప్పటికీ కనిపిస్తున్నాయని అన్నారు. దీనికి రేషన్ పంపిణీ వాహనాలే నిదర్శనమన్నారు. నిత్యావసర సరుకులు, ఇసుక దొరకడం కష్టంగా ఉందని దీనిపై వెంటనే ప్రభుత్వం దృష్టిసారించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఇతర పార్టీల నాయకులకు పథకాలు అందించరాదని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. జమిలి ఎన్నికల కోసం కూటమి నాయకులు ఆరాటపడుతున్నారని, మోడీని ప్రసన్నం చేసుకుని అభినందనలు పొందడమే తప్ప దీనివలన ప్రయోజనం లేదన్నారు. సమావేశంలో వెంకట్, సూరిబాబు పాల్గొన్నారు.

101 దర్గాల 72వ ఉరుసు మహోత్సవం

తాడికొండ, అక్టోబరు 11: మండల పరిధిలోని నిడుముక్కలలోని 101 దర్గాలు ఉన్న హజరత్ పిరానేపీర్ దస్తగీర్ మహబూబ్ సుభాని అవులిఆ బాబా 72వ ఉరుసు మహోత్సవాలు ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు జరుగుతుందని దర్గా ముజావర్ ముతవల్లి షేక్ షబ్బీర్ బాషా తాజ్‌వుల్ ఖాద్రి శుక్రవారం తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా కోరారు.

28 మద్యం షాపులకు 1434 దరఖాస్తులు

మంగళగిరి, అక్టోబరు 11: మంగళగిరి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని 28 మద్యం దుకాణాలకు శుక్రవారం సాయంత్రం గడువు ముగిసే సమయానికి ఆశావహుల నుంచి 1,434 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. మంగళగిరి, తాడేపల్లి పరిధిలోని 19 దుకాణాలకు 861 దరఖాస్తులు, తాడికొండ తుళ్లూరు పరిధిలోని 9 దుకాణాలకు 573 దరఖాస్తులు అందాయన్నారు. మంగళగిరి ఎక్సైజ్ సర్కిల్‌లో మొత్తం దరఖాస్తుల ద్వారా నాన్‌రిఫండబుల్ ఎమౌంట్ కింద సుమారు రూ.28.68 కోట్ల మేర ఆదాయం లభించిందన్నారు.

ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్ పట్టివేత

తుళ్లూరు, అక్టోబర్ 11: ఉద్దండ్రాయునిపాలెం ఇసుక రీచ్ నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను తుళ్లూరు పోలీసులు శుక్రవారం సాయంత్రం పట్టుకున్నారు. డ్రైవర్ పులి విజయరావు, యాజమాని రవిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తుళ్లూరు సీఐ గంగా వెంకటేశ్వరావు హెచ్చరించారు.

పెదనందిపాడులో దొంగలు హల్‌చల్

పెదనందిపాడు, అక్టోబరు, 11 : మండల కేంద్రం పెదనందిపాడులో గురువారం రాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. లావువారిచెరువు కట్ట సమీపంలోని ఓ టీ దుకాణంలో గల్లాపెట్టె తాళం పగులగొట్టి నగదుతో పాటు, సిగిరెట్ ప్యాకెట్లు, చెక్‌పోస్టు వద్ద ఉన్న ఓ పాత ఇనుము(స్క్రాప్) దుకాణంలో 6 క్వింటాళ్ల పాత ఇనుము, నాగులపాడు రోడ్డులో నిర్మాణంలో ఉన్న రామారావు ఇంటి వద్ద రెండు నీళ్ల మోటార్లను అపహరించారు. బాధితులు ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



అడవి తుమ్మ చెట్లు తొలగిస్తున్న కారంపూడిపాడు యువత

అడవి తుమ్మ చెట్లను స్వచ్ఛందంగా తొలగించిన యువత

వట్టిచెరుకూరు, అక్టోబరు 11 : మండలంలోని ముట్లూరు, కారంపూడిపాడు మధ్య రోడ్డుకు ఇరువైపులా అడవి తుమ్మచెట్లు పెరిగి ప్రమాద భరితంగా మారాయి. ఒక వైపు గతుకులమయంగా ఉన్న రోడ్డుకు తోడు మరో వైపు రోడ్డుకు ఇరువైపులా కిక్కిరిసిన అడవి తుమ్మ చెట్ల కారణంగా ద్విచక్ర వాహనదారులకు చుక్కలు కన్పిస్తున్నాయి. ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరిగిన సంఘటనలు లేకపోలేదు. ప్రమాదాలకు నిలయంగా మారిన అడవి తుమ్మచెట్లను శుక్రవారం కారెంపూడిపాడుకి చెందిన యువత స్వచ్ఛందంగా తొలగించారు.

ఎస్‌ఐగా మధుపవన్ బాధ్యతల స్వీకరణ



పెదనందిపాడు, అక్టోబరు, 11 : పెదనందిపాడు పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా అద్దంకి మధుపవన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. పట్టాభిపురం నుండి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ రాజ్‌కుమార్ ఒంగోలుకు బదిలీ అవ్వడంతో ఇన్‌చార్జ్‌గా ఎస్ఐ నరహరిని నియమించారు. బదిలీపై ఆయన పట్టాభిపురం వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుపవన్ మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టిసారిస్తానని, ట్రాఫిక్ సమస్య, దొంగతనాల నియంత్రణపై చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు. ఆయనను సిబ్బందితో పాటు పలువురు నాయకులు కలిసి అభినందనలు తెలిపారు.

నూతన ఇసుక విధానాన్ని వెంటనే అమలు చేయండి

తాడేపల్లి, అక్టోబరు 11: ఎన్నికల వాగ్దానంలో భాగంగా నూతన ఇసుక విధానాన్ని కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. గురువారం రాత్రి ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి సీపీఎం 1వ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అవుతున్నా ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తేవడంలో విఫలమయ్యారని చెప్పారు. తాడేపల్లి పరిసర ప్రాంతాల్లో రెండు వేలకు పైనే భవన నిర్మాణ కార్మికులకు సరియైన ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామాల్లో, రోడ్లు, డ్రైయిన్లు, మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కుంచనపల్లి 1వ శాఖ కార్యదర్శిగా అమ్మిశెట్టి రంగారావును ఎన్నుకున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నేత రవి

ఐక్యతతోనే కార్మిక సమస్యల పరిష్కారం

మంగళగిరి, అక్టోబరు 11: సమస్యల పరిష్కారం కోసం కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని ఏపీ మునిసిపల్ వర్కర్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాజధాని కమిటీ కార్యదర్శి ఎం.రవి పిలుపునిచ్చారు. యూనియన్ ఎంటీఎంసీ కమిటీ సమావేశం శుక్రవారం రాత్రి స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగింది. రవి మాట్లాడుతూ యూనియన్ పోరాట ఫలితంగా అనేక సమస్యలను పరిష్క రించుకోవడం జరిగిందని చెప్పారు. సమావేశంలో యూనియన్ అధ్యక్షురాలు వి.వెంగమ్మ, ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ చెంగయ్య, పేరం పూర్ణచంద్రరావు, పార్వతి పాల్గొన్నారు.

పట్టభద్రులంతా ఓటర్లుగా చేరండి.. విజయానికి సహకరించండి

● మాజీ మంత్రి ఆలపాటి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

బాపట్ల, అక్టోబరు 11 : పట్టభద్రులంతా ఓటర్లుగా చేరి రాబోయే కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు ఇచ్చి గెలిపించాలని మాజీ మంత్రి, కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కోరారు. బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం పార్టీశ్రేణులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అధ్యక్షత వహించగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్స్ అంతా ఓటరుగా నమోదై మంచి పరిపాలనదక్షత కలిగిన చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు సలగల రాజశేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి శాశ్వత ఓటరు లిస్ట్ ఉండదు కావున ప్రతి ఎన్నికకు కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఏ అభ్యర్థి ఎక్కువగా ఓటర్లు నమోదు చేయించగలరో ఆ అభ్యర్థి గెలుపు తథ్యమన్నారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న మొట్ట మొదటి ఎన్నిక కావున ఎక్కువగా ఓటర్లు నమోదు కావాలని కోరారు. కూటమి ప్రభుత్వం బలంగా ఉందని నిరూపించుకోవటానికి ఇదొక అవకాశమన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, బాపట్లపరిశీలకులు సాంబిరెడ్డి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు తాతా జయప్రకాష్ నారాయణ, మానం విజేత, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పమిడి భాస్కరరావు తోట నారాయణ రావు, తానికొండ దయాబాబు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, జనసేన నాయకురాలు గుంటుపల్లి తులసీకుమారి తదితర నాయకులు పాల్గొని ప్రసంగించారు.







గుంటూరు నగరంలో శుక్రవారం ఆకాశం మేఘావృతమై భారీ వర్షం కురిసింది. వర్షానికి వాహనదారులు, చిరు వ్యాపారులు ఇబ్బందులకు గురయ్యారు. నగరంలోని మూడువంతెనలు, పలు చోట్ల వర్షపు నీరు నిలిచింది. శివారు ప్రాంతాల ప్రజలు వర్షపు నీటితో ఇబ్బందులు పడ్డారు. - గుంటూరు.

















గుంటూరు రూరల్ వార్తలు

మంగళగిరి తాడికొండ ప్రత్తిపాడు

సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోండి

మంగళగిరి, అక్టోబరు 11: సామాన్యుల చేతుల్లో పారదర్శకమైన సమాచారాన్ని ఉంచడం కోసం ఉద్దేశించిన సమాచార హక్కు చట్టాన్ని ప్రజలందరూ సద్వి నియోగం చేసుకోవాలని సమాచార హక్కు చట్టం కమిషనర్లు కోరారు. సమాచార హక్కు చట్టం-2005 ఏర్పడి 19 ఏళ్ల గడిచిన సందర్భంగా ఫోరం ఫర్ ఆర్టీఐ ఆధ్వర్యంలో శుక్రవారం మంగళగిరి లోని ఆర్టీఐ కమిషన్ కార్యాలయంలో కేకును కట్ చేశారు. ఆర్టీఐ రాష్ట్ర కమిషనర్లు చావలి సునీల్, రెహానా బేగం, ఎ.ఉదయ భాస్కర్ రెడ్డిలను ఫోరం ప్రతినిధులు కలిసి సన్మానించారు.

ఫోరం జాతీయ అధ్య క్షుడు ప్రత్తిపాటి చంద్రమోహన్ మాట్లాడుతూ ఆర్టీఐ వచ్చి ఏళ్లు గడు స్తున్నా చాలా మందికి ఈ చట్టంపై అవగాహన లేదన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ఆర్టీఐ కార్యకర్తలు సమాజంలో అవినీతిని అరికట్టేం దుకు కృషి చేయాలని, ఆర్టీఐని సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఉపా. ధ్యక్షుడు మట్టా ప్రసాద్ మాట్లాడుతూ దేశంలోని రాష్ట్ర కమిషన్ కార్యా లయాలు ఆర్టీఐ విస్తృతికి చర్యలు తీసుకోవాలని, జిల్లా, మండల, గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని, ఆర్టీఐ కార్యకర్తల రక్షణ కల్పిం చాలని కోరారు. కాగా, ఆర్టీఐ చీఫ్ కమిషనర్ బాషా ఆర్టీఐ కార్యకర్తలను కలి సేందుకు విముఖత చూపించారని ఫోరం ప్రతి నిధులు తెలిపారు. కార్య క్రమంలో ఫోరం ఫర్ ఆర్టీఐ కడప, కర్నూలు, కృష్ణా, కాకినాడ, విశాఖ జిల్లాల అధ్యక్షులు తిరుమలరెడ్డి, యల్లప్ప, డాక్టర్ అశోక్, శివ, వడ్డాది ఉదయ్‌కుమార్, హైకోర్టు న్యాయవాదులు పాల్గొన్నారు.



ఆర్టీఐ డే వేడుకల్లో పాల్గొన్న ఫోరం ఫర్ ఆర్టీఐ ప్రతినిధులు

రాజధానిలో వైన్ షాపులకు అత్యధిక దరఖాస్తులు

తుళ్లూరు, అక్టోబరు 11: రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే విజయవాడ సిటీ తర్వాత రాజధాని అమరావతిలో వైన్ షాపులకు అత్యధికంగా టెండరు దరఖాస్తులు వచ్చాయి. తుళ్లూరు మండలంలో 4 షాపులకు టెండర్లు ప్రకటించగా, ఒక్కో షాపునకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు 120 వరకు వచ్చాయి. మాన్యువల్ దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఒక్కో షాపునకు 150 వరకు దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. శుక్రవారం రాత్రి 7 గంటల వరకు వైన్ షాపు టెండర్‌లకు అప్లికేషన్ల ప్రక్రియ కొనసాగింది.

13 మద్యం షాపులకు 350 అప్లికేషన్లు

ప్రత్తిపాడు, అక్టోబరు 11: ప్రత్తిపాడు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మూడు మండలాల పరిధిలోని 13 మద్యం దుకాణాలకు భారీగా అప్లికేషన్లు వచ్చాయి. మొత్తం 350 మంది అప్లికేషన్లు సమర్పించినట్లు ప్రత్తిపాడు ఎక్సైజ్ సీఐ అశోక్ తెలిపారు. దీని ద్వారా ఏడు కోట్ల రూపాయల ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ప్రత్తిపాడు మండలంలో నాలుగు దుకాణాలు, వట్టిచెరుకూరు మండలంలో మూడు దుకాణాలు, చేబ్రోలు మండలంలో ఆరు దుకాణాలకు ఈ అప్లికేషన్లు స్వీకరించే ప్రక్రియ పూర్తయిందని, ప్రత్తిపాడు మండల పరిధిలోని నాలుగు మద్యం దుకాణాలకు అత్యధికంగా అప్లికేషన్లు దాఖలైనట్లు అశోక్ తెలిపారు.

కుండపోత వర్షం.. లోతట్టు ప్రాంతాలు జలమయం

కాకుమాను, అక్టోబరు 11 :మండల వ్యాప్తంగా శుక్రవారం మధ్యాహ్నం వరకు పొడిగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా మారింది. కుండపోత వాన కురిసింది. మండల కేంద్రమైన కాకుమానులో ప్రధాన రహదారిలో వాననీరు పారడంతో వాహనచోదకులు, పాదచారులు ఇబ్బంది పడ్డారు. స్థానిక శివాలయం వద్ద గుంతలలో వాన నీరు నిలిచింది. కాకుమాను శివారు లోలెవల్ చప్టాపై భారీ గుంతలలో వాననీరు నిలవడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడ్డారు.

ఎన్నారైలో క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతం

మంగళగిరి, అక్టోబరు 11: చినకాకాని ఎన్నారై హృద్రోగ నిపుణులు అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ వివరాలను వైద్యులు వెల్ల డించారు. తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న 75 సంవత్సరాల వృద్ధుడు గత నెల 30న ఆసుపత్రికి వచ్చారని, అత్యాధునిక పద్ధతుల ద్వారా గుండె రక్తనాళాల్లో పేరుకుపోయిన కాల్షియంను సమర్థ వంతంగా తొలగించి స్టంట్ అమర్చినట్టు చెప్పారు. గుండెలోని మూడు రక్తనాళాల్లో జబ్బు తీవ్రత అధికంగా వుండడంతో కరో నరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్టింగ్ చేయించాలని తొలుత సూచించినా, చాకచక్యంతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి స్టంటింగ్ ప్రక్రియ చేసినట్టు తెలిపారు. కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ జాన్ సతీష్ నేతృత్వంలో డాక్టర్ కృష్ణప్రసాద్, డాక్టర్ తిరుపతిరావు, వైద్యుల బృందం కాంప్లెక్స్ ఇంటర్వెన్స్‌ను విజయవంతంగా నిర్వహించారని వెల్లడించారు.


శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించిన ఎన్నారై వైద్యుల బృందం

సబ్సిడీపై కందిపప్పు, ఆయిల్ ప్యాకెట్ల పంపిణీ

కాకుమాను, అక్టోబరు 11 : రాష్ట్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువులు పామాయిల్, కందిపప్పు సబ్సిడీపై సరఫరా చేస్తుందని తహసీల్దారు వెంకటస్వామి అన్నారు. మండల కేంద్రమైన కాకుమానులో శుక్రవారం రామకోటేశ్వరరావు దుకాణంలో పామాయిల్ రూ.110, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.124 కు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని సబ్సిడీ పై ప్రభుత్వం వీటిని సరఫరా చేయడం అభినందనీయమని అన్నారు. దసరా పండగను ప్రజలు సుఖ సంతోషాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు కె.వీరయ్య చౌదరి, మాజీ ఎంపీపీ రాంగోపాల్, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. అగస్టీన్, వీర శంకర్‌రావు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● తాడేపల్లి, అక్టోబరు 11: విజయదశమి సందర్భంగా తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలో పంచాయతికి చెందిన 20 మంది మున్సిపల్ సిబ్బందికి 12 రకాల సరుకులను గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత, దాత కాట్రగడ్డ మధుసూదన రావు గ్రామంలో శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు ఈపూరి బాబు, వడ్డేశ్వరం అబ్రహం, షేక్ నాగుర్ వలి, జె.దాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సుపరిపాలనే లక్ష్యం

పెదనందిపాడు, అక్టోబరు, 11 : ప్రజలకు సుపరిపాలన అందిచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ అన్నారు. స్థానిక బొడ్డురాయి సెంటర్లోని కిరాణా దుకాణంలో వినియోగదారుల వ్యవహారములు, ఆహార పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వంటనూనె అమ్మకాల కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు నిత్యావసర సరుకుల నియంత్రణకు చర్యలు చేపడుతూ లబ్ధిదారులకు మేలుచేస్తుందన్నారు.

జయ జయహే మహిషాసుర మర్దిని

మంగళగిరి సిటీ, అక్టోబరు 11: దేవీ శరన్నవరాత్రుల సంద ర్భంగా మంగళగిరి పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పట్టణంలోని పలు ఆలయాల్లో కొలువైన అమ్మవార్లు వివిధ రూపాల్లో భక్తులకు దర్శన మిచ్చారు. దసరా మండపాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాల వద్ద భక్తులు పూజలు, భజనలు చేశారు. పాత మంగళగిరి దుర్గానగర్‌లోని శ్రీ కనకదుర్గ అమ్మవారు, ఎర్ర చెరువు వద్ద కొలువైన శ్రీ కాళీ మాత అమ్మవారు మహిషాసుర మర్దినిగా భక్త లకు దర్శన మిచ్చారు. నృసింహా లయంలో శ్రీ రాజ్యలక్ష్మీ అమ్మవారు, ఘాట్‌రోడ్డులోని శ్రీ పద్మావతి అమ్మ వారు ధైర్యలక్ష్మీ అలంకారంలో దర్శనమిచ్చారు. దుర్గా నగర్ కనకదుర్గ ఆలయంలో శనివారం ఉదయం అమ్మవారు విజయదుర్గ అలంకారంలో దర్శనమిస్తారని, సామూహిక కుంకుమార్చనలు, మహాన్నదాన వితరణ అనంతరం సాయంత్రం గ్రామోత్సవం జరుగుతుం దని భక్తబృందం ప్రతినిధి ఇంటూరి దుర్గాప్రసాద్ తెలిపారు.


మహిషాసుర మర్దినిగా కనకదుర్గమ్మ

●తాడేపల్లి, అక్టోబరు 11: ఉండవల్లి సెంటర్‌లోని అయోధ్య ప్రాంగణంలో అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. కార్య క్రమంలో అయోధ్య ప్రాంగణం కమిటి సభ్యులు ఎల్.కిషోర్‌కుమార్, జె.వెంకటేష్, శ్రీనివాస శాస్త్రి, జి.కొండలరావు పాల్గొన్నారు.

● దుగ్గిరాల, అక్టోబరు 11: మండలంలోని పలు గ్రామాల్లో అమ్మవారి ఆలయ ప్రాంగణాలు భక్తులతో కళకళలాడాయి. కేఆర్ కొండూరు శ్రీమహంకాళీ అమ్మవారు, దుగ్గిరాల శ్రీగంగాపార్వతీ సమేత శ్రీనాగే శ్వరస్వామివారి ఆలయంలో అమ్మవారు శుక్రవారం శ్రీమహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈఓ కోగంటి సునీల్ ఆలయానికి వచ్చిన భక్తుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. పెదకొండూరు, ఈమని, పేరుకలపూడి, చిలువూరు, పెనుమూలి, రేవేంద్రపాడు, తుమ్మపూడి, గొడ వర్రు తదితర గ్రామాల్లోని అమ్మవారి ఆలయాలకు వచ్చే భక్తులకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దుగ్గిరాలలోని శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీభూనీలాసమేత శ్రీకల్యాణవేంకటేశ్వరస్వామి గ్రామోత్సవం శుక్రవారం సాయంత్రం నిర్వహించారు.

●తాడికొండ, అక్టో బరు 11: తాడికొండ శివారు బడేపురంలో అమ్మవారిని దుర్గాదేవిగా, మోత డక శివాలయంలో అమ్మవారిని, తాడికొండలోని వీరభద్రస్వామి ఆల యంలో అమ్మవారిని మహిషాసుర మర్దినిగా అలంకరించి పూజలు నిర్వ హించారు. తాడికొండ లోని పాత సినిమాహాల్ సెంటర్, పడమట వీధి, చింతచెట్టు సెంటర్‌లో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేపట్టారు. తాడి కొండ సీఐ కే వాసు బడేపురంలో అమ్మవారిని దర్శించుకున్నారు. తాడికొండలోని పాత సినిమా హాల్ సెంటర్‌లో నిర్వహించిన పూజల్లో మహిళలు పాల్గొన్నారు.

● కాకుమాను, అక్టోబరు 11: కొండపాటూరులో స్వయంభు శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయం, అప్పాపురంలో శ్రీ భువనేశ్వరి దేవి, పోలేరమ్మ తల్లి దేవాలయం, మండల కేంద్రమైన కాకుమానులో గంగా పార్వతి సమేత అగస్త్యేశ్వర స్వామి ఆలయం, రేటూరులో అమరామృత లింగేశ్వరి తదితర ఆలయాలలో అమ్మవార్లను దుర్గాదేవిగా అలంకరించారు.

● తుళ్లూరు, అక్టోబరు 11: తెలుగు యువత ఆధ్వర్యంలో పెదపరిమిలో భారీ గుడి సెట్టింగ్ వేసి అమ్మవారి విగ్రహాన్ని నెలకొల్పిన దగ్గర అన్నదానం నిర్వహించారు. విజయదశమి పర్వదినం సందర్భంగా అమ్మవార్లకు గ్రామోత్సవం, అనంతరం నిమజ్జనోత్సవం నిర్వ హించనున్నారు.

● పెదనందిపాడు, అక్టోబరు, 11 : స్థానిక సోమేశ్వరస్వామి దేవస్థానంలో మహిషాసురమర్దినిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. వాసవీకన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారిని పలు రకాల పండ్లతో ప్రత్యేకంగా అలంకరించారు.









తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

చెడుపై మంచి సాధించిన రోజు విజయ దశమి

● ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు టౌన్, అక్టోబరు 11: చెడుపై మంచి సాధించిన విజయం సందర్భంగా నిర్వహించుకునే విజయదశమి పర్వదినం సందర్భంగా దుర్గా మాత ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, జిల్లాలోని పాడి రైతులందరికీ సకల శుభాలు కలగాలని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆకాంక్షించారు. ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలను తెలియజేశారు. జనసేన సమన్వయకర్త వడ్రాణం మార్కండేయబాబు, కాంగ్రెస్ ఇన్‌చార్జి జక్కా రవీంద్రనాథ్, బీజేపీ పట్టణ, మండల అధ్యక్షుడు గోవాడ వెంకటకృష్ణారావు, వడ్రాణం ఉదయ్ చంద్రరావు, పలు రాజకీయ పార్టీల నాయకులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.


తెనాలి అష్టలక్ష్మి ఆలయంలో ..


కొల్లిపర శివాలయంలో మహిషాసురమర్ధినిగా


కొల్లిపర షిర్డీ సాయిబాబా మందిరంలో మహిషాసురమర్ధినిగా అమ్మవారు


పొన్నూరులో మహిషాసుర మర్ధిని దేవిగా కనకదుర్గా భవానీ అమ్మవారు

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

తెనాలి రూరల్, అక్టోబరు 11: మండలంలోని నందివెలుగులోని అగస్త్యేశ్వరస్వామి వారి ఆలయంలో దసరా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. కనక దుర్గమ్మవారు శుక్రవారం సంతానలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

● తెనాలి, మారీసుపేట: గంగానమ్మపేటలోని శ్రీవిద్యాపీఠం సాలిగ్రామ మఠం ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారు మహిషాసురమర్ధినిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి సుప్రభాతసేవ, అభిషేకాలు, అష్టదళ పాదపూజలను నిర్వహించారు.

● పొన్నూరు టౌన్: పట్టణ శివారులోని జీబీసీ రోడ్డులో కనకదుర్గా భవానీ ఆలయంలో మహిషాసుర మర్ధిని అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారిని పూజించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలలో తరలివచ్చారు. ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు జరిగాయి. కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలోని విశాలాక్షమ్మ మహిషాసురమర్ధనిగా, వాసవి కన్యకా పరమేశ్వరి, కోదండరామయంలో దుర్గాదేవిగా, చింతలపూడిలోని భ్రమరాంబా దేవి, చేబ్రోలు మండలంలోని శలపాడులో మహిషాసుర మర్ధినిగా అలంకరించారు. పొన్నూరు పట్టణంలోని తోటమ్మ తల్లి అమ్మవారు రాజశ్యామల మాతగా భక్తులకు అభయమిచ్చారు.

● కొల్లిపర: మండల కేంద్రం కొల్లిపర షిర్డి సాయిబాబా మందిరంలో, గంగా పార్వతీ సమేత ముక్తేశ్వరస్వామి దేవస్థానంలో, శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి ఆలయంలో, ఆర్యవైశ్య కల్యాణ మండపంలో, శ్రీవీరభద్రస్వామికాలనీలో, మున్నంగి శ్రీభీమేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని మహిషాసురమర్ధనిగా అలంకరణ చేశారు.

● తెనాలి అర్బన్, బోసురోడ్డులోని శ్రీవాసవీ ఆలయంలో వాసవీ అమ్మవారిని మహిషాసురమర్ధనిగా, రాజరాజేశ్వరి అమ్మవారిని కాళికాదేవిగా అలంకరించారు. శ్రీలక్ష్మీ కూచిపూడి నృత్య కళాకేంద్రం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. మారీసుపేటలోని చంద్రమౌళేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని మహిషాసురమర్ధనిగా అలంకరించారు. లాస్య కూచిపూడి నాట్యాలయం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన చేశారు. దేవీచౌక్‌లోని శ్రీరాజరాజేశ్వరి ఆలయంలో మహిషాసురమర్ధనిగా అలంకరించారు. శ్రీనివాస నాట్యాలయం కళాకారులు నృత్య ప్రదర్శన చేశారు. అష్టలక్ష్మి ఆలయంలో అమ్మవారిని లక్ష్మీదేవిగా అలంకరించగా భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. అమ్మవారికి 108 తామర పువ్వులు, చామంతి పూలతో పూజలు చేసి, రూ.4 లక్షలతో అలంకరించారు.

పోటాపోటీగా నాటక ప్రదర్శనలు


మతమా మానవత్వమా నాటికలో సన్నివేశం

తెనాలి అర్బన్, అక్టోబరు 11: వీణా అవార్డ్స్ 2024 పేరిట ప్రదర్శిస్తున్న సాంఘిక నాటక, నాటిక పోటీలు పోటా పోటీగా సాగుతున్నాయి. ఆయా నాటక సంస్థలు అవార్డులు గెలుచుకునేందుకు పోటీ పడుతున్నాయి. కళల కాణాచి, వేద గంగోత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో శుక్రవారం నాలుగు నాటికలు ప్రదర్శించారు. గుంటూరు అభినయ ఆర్ట్స్ వారి ఇది అతని సంతకం నాటకం స్నిగ్ధ రచించగా రవీంద్రరెడ్డ దర్శకత్వం వహించారు. శ్రీకాకుళం లలితశ్రీ కళాసమితి ప్రదర్శించిన మతమా మానవత్వమా నాటికను సూర్యప్రకాశరావు రచించగా రామలింగస్వామి దర్శకత్వం వహించారు. హైదరాబాద్ యువభేరి థియేటర్ కళాకారులు ప్రదర్శించిన నా శత్రువు నాటిక తామేశ్వరయ్య రచించగా సత్యనారాయణ దర్శకత్వం వహించారు. వరంగల్ స్టార్ బ్రదర్స్ కళాకారులు ప్రదర్శించిన చాంద్ సూరజ్ నాటికను చారి రచించగా రవీంద్ర దర్శకత్వం వహించారు. నాటక పోటీల ప్రదర్శనలను బుర్రా సాయిమాధవ్, చెరుకుమల్లి సింగారావు తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

నేడు 70 మంది రైతులకు తైవాన్ స్ప్రేయర్లు పంపిణీ

పొన్నూరు టౌన్, అక్టోబరు 11: మండల పరిధిలోని మునిపల్లెలో శనివారం 70మంది రైతులకు తైవాన్ స్ప్రేయర్ల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర చేతుల మీదుగా జరగనునట్లు ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం తెలిపారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ కార్యాలయాన్ని ప్రారంభించనునట్లు తెలిపారు.

రాయితీపై వంట నూనె కేంద్రాలు ప్రారంభం

పొన్నూరు టౌన్, అక్టోబరు 11: పొన్నూరు పురపాలక సంఘం పరిధిలో రాయితీపై అందించే వంట నూనె పంపిణీ కేంద్రాలను ప్రారంభించినట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ ప్రశాంతి తెలిపారు. శుక్రవారం పొన్నూరు పట్టణంలోని ఆరు కేంద్రాలను ప్రారంభించారు. పట్టణంలోని సత్యనారాయణ ట్రేడర్స్, వినాయక ఆయిల్ ట్రేడర్స్, విఘ్నేశ్వర ఆయిల్ జనరల్ ట్రేడర్స్, వెంకట గాయిత్రీ ట్రేడర్స్, వెంకటేశ్వర ఆయిల్ జనరల్ ట్రేడర్స్, వెంకట సత్యసాయి ఆయిల్ ట్రేడర్స్ ఈ రాయితీ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పామాయిల్ లీటర్ రూ.119, సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటర్ రూ.130 ఈ కేంద్రాలో విక్రయించనునట్లు చెప్పారు.

అలరించిన చిన్నారుల నృత్యాలు

తెనాలి, మారీసుపేట అక్టోబరు 11: స్థానిక శివాజీచౌక్‌లోని శ్రీకాళీమాతా దేవాలయం వద్ద దేవీ నవరాత్రులలో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో చిన్నారులు చేసిన కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. శ్రీ కాళీమాత దేవస్థాన కమిటీ అధ్యక్షుడు గుమ్మడి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దశరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం రాత్రి జంధ్యాల శ్రీరామచంద్రమూర్తి శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శనను నిర్వహించారు. అనంతరం నాట్యాచార్యులు జంధ్యాల శ్రీరామచంద్రమూర్తిని దుశ్శాలవాతో కమిటీ సభ్యులు సత్కరించారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి: సీఐ

పొన్నూరు టౌన్, అక్టోబరు 11: సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని రూరల్ సీఐ వై కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో జిల్లా ఎస్పీ ఆదేశాలతో వారధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ మోసాలపై రూపొందించిన లఘు చిత్రాలను ప్రదర్శించారు. అపరిచిత వ్యక్తులతో ఫోన్ సంభాషణలు, సమాచార మార్పిడి, చేయవద్దని సూచించారు. బ్యాంక్‌ల నగదు లావాదేవీల సమయంలో అపరిచితులను నమ్మవద్దని సూచించారు. లాటరీ తగిలాయని, బహుమతులు వచ్చాయని వచ్చే ఫోన్‌కాల్స్ అసత్యాలు అని తెలిపారు. డిజిటల్ అరెస్టులు లేనేలేవన్నారు.

పారిశుధ్యమే ప్రధాన లక్ష్యం: కమిషనర్ రమేష్ బాబు

పొన్నూరు టౌన్, అక్టోబరు 11: పురపాలక సంఘంలో పారిశుధ్యం మెరుగుపర్చటమే ప్రధాన లక్ష్యం అని మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ల రమేష్‌బాబు అన్నారు. పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలులో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద మొలిచిన పిచ్చి చెట్లు, చెత్తను శుక్రవారం తొలగించారు. అలాగే పలు వార్డులో పర్యటించి గృహాల మధ్య నిల్వ ఉన్న చెత్త తొలగింపుకు ఆదేశాలు ఇచ్చారు.

చిరువ్యాపారికి తోపుడు బండి వితరణ

తెనాలి, మారీసుపేట అక్టోబరు 11: స్థానిక ఐతానగర్ లింగారావు సెంటర్‌లో శుక్రవారం యంగ్ జనరేషన్ టీం అధ్యక్షుడు షేక్ సాదిక్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారి తెనాలి ఇస్సాక్‌కు తోపుడు బండిని అందజేశారు. ఈ సందర్భంగా టీం అధ్యక్షుడు సాదిక్ మాట్లాడుతూ ముఠా కార్మికుడిగా పని చేస్తున్న ఇస్సాక్‌కు వయసు పైబడటంతో అనారోగ్యానికి గురై గుండె ఆపరేషన్ చేయించుకున్నారు. అతని బతుకుతెరువు కోసం కూరగాయల వ్యాపారానికి తోపుడు బండిని అందించామని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది హరిదాసు గౌరిశంకర్, శివ, టీం సభ్యులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని పరిరక్షించాలి: ప్రసాదరావు

తెనాలి అర్బన్, అక్టోబరు 11: ప్రభుత్వ పాఠశాలల విద్యారంగాన్ని పరిరక్షించాలని ఏపీటీఎఫ్ మాజీ ప్రధాన కార్యదర్శి పి.పాండురంగ వరప్రసాదరావు కోరారు. తెనాలి జోన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టా జనార్ధన్ అధ్యక్షతన అధ్యయన తరగతులు నిర్వహించారు. విద్యారంగ పరిణామాలు-సమస్యలు అనే అంశంపై ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రాథమిక విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందన్నారు.

పారిశుధ్యంపై అసిస్టెంట్ కమిషనర్ సమీక్ష

తెనాలి, మారీసుపేట అక్టోబరు 11: పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో శుక్రవారం శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, శానిటేషన్ శెక్రటరీలు, నగర దీపికలతో మున్సిపల్ అసిస్టెంటు కమిషనర్ లక్ష్మీపతిరావు శానిటేషన్‌పై సమీక్ష నిర్వహించారు. వార్డులలో శానిటేషన్ పనులను పారిశుధ్య కార్మికులు సక్రమంగా నిర్వహించేలా చూడాలని ఆదేశించారు.